పెద్దకథ

# శోకసుఖం

— శంకర్

క్రత్తీలేని ఒట్టి నిజం చెప్పెయ్యాలని కలం చేతపుచ్చుకున్నానివాళ. వరదాచరణ్ వైరాగ్య గాథ జరిగింది జరిగినట్టు చెపుతున్నాను. వీసమైనా కల్పనచేర్చి కలీ చెయ్యను. అసలు జరిగినదానికి వేరే రంగు పుయ్యడం అనవసరం. అంతా నాటకంలాగా జరిగిపోయింది.

వరదాచరణ్ నాకు చాల కాలంగా తెలుసు. అప్పుడు యిద్దరం ఒకే గవర్నమెంటు ఆఫీసులో పనిచేసేవాళ్ళం. నేను టపటపా డబ్బా వాయించే వాణ్ని-టైపిస్టుని. వరదాచరణ్ హాల్దార్ బియ్యే పాసయి నేరుగా పైమెట్టు మీద అప్పర్ డివిజన్ క్లర్క్‌గా వచ్చి కూర్చున్నాడు. ఆ రోజుల్లో బియ్యే పాసయిన వాడికింకా మానమర్యాదలూ గౌరవం వుండేవి. ఆరంభంలోనే రెండు ఇంక్రిమెంట్లు పుచ్చుకుని వచ్చాడు.

వరదాచరణ్ బియ్యే పాసయినవాడయినా, ఆఫీసులో కూచుని అతనితో అప్పుడప్పుడు కబుర్లు వేసుకునేవాణ్ని. మా సీనియర్ టైపిస్టు ప్రాణవల్లభ్ అంటూ వుంటాడు: "నెల జీతం తక్కువే అయినా ఇదిగో కాస్త సరదాగా మాట్లాడుకోడానికి వీలుంటుందనేగదా. గవర్నమెంటు ఉద్యోగంలో చేరడం!" అని.

కాని వరదాచరణ్ పనిలో మాత్రం చాలా సీరియస్. సరదాగా మాట్లాడుతూ మాట్లాడుతూనే ఆఫీసు పని కూడా చేసుకుంటూపోయేవాడు. ప్రాణవల్లభ్ అనేవాడు: "అరే భాయ్ వీ సీ! పనిలో ఇంత శ్రద్ధ మన ఆఫీసరు కూడా చూపించడయ్యా" అని.

వరదాచరణ్ విసుక్కునేవాడు కాదు. మెత్తగా నవ్వుతూ అనేవాడు: "టైపిస్టులికి ఒక సదుపాయం వుందండీ. బ్లైండ్ ఫోల్డ్ సిస్టమ్ ధర్మమా అని-చేతులు. కళ్ళు. ముఖం ఒకే సమయంలో విడివిడిగా వేటి పనులు అవి చేసుకుపోతాయి. మరి నాకు కళ్ళు పెట్టుకు చూడకపోతే రాయడానికి లేదుగా."

"హుం పేరు వీ.సీ. బుద్ధి కూడా బీసీ నాటిదే" అనేవాడు ప్రాణవల్లభ్.

వరదాచరణ్‌కి ఇరవైయారేళ్ళు. తెలివైన ముఖకవళిక, పెద్దపెద్ద కళ్ళు. కళ్ళకి సరిపడ్డ మందమైన కళ్ళజోడు. "చక్కగా చదువుకున్న కుర్రవాడు. మరి బుద్ధి ఇంత మందంగా ఉందేమిటో, భగవంతుడికే తెలియాలి" అంటాడు ప్రాణవల్లభ్.

నా ఉద్దేశంలో అతను మితిమీరిన చలాకీకాదు. రామకృష్ణ, వివేకానందుల పేర్లు ఆదర్శంగా పెట్టుకున్న మఫసిల్ కాలేజీలో చదువుకున్నవాడు. ఊరికే అబద్ధం ఆడకూడదనీ. అన్నంపెట్టినవాణ్ని తిట్టకూడదనీ. ఎవరినీ దగా చెయ్యకూడదనీ. ఇటువంటి ఆదర్శాలమధ్య పెరిగాడు. ఎవర్నీ బాధపెట్టడు. తిట్టడు. "నాకు మంచి జరగాలి. నాతోపాటు అందరికీ కొంత మంచి జరగాలి" అనేవాడు.

నాకుమాత్రం తెలిసిన విశేషం వొకటుంది. పుస్తకాలు బాగా చదువుతాడు ముఖ్యంగా చీనా గురించి ఏ పుస్తకం కనపడ్డాసరే రాత్రంతా మేలుకుని కూడా శ్రద్ధగా చదువుతాడు. నాకూ అప్పట్నించే కొంచెం సాహిత్యవ్యాధి అంటుకుంది. ఆఫీసులో మధ్యాహ్నం టిఫిన్‌వేళ కూచుని నాతో ఆ సాహిత్యం చర్చించేవాడు. మాట్లాడితే చీనా అంటూ మొదలెట్టేవాడు. "మన ఇండియాలోలాగే చీనాలోకూడా ప్రాచీనకాలంలో సత్యాన్వేషణ జరిగేది. విదేశాలనించి శత్రువులు మాటిమాటికీ మన దేశంమీద దాడిచేసి ధ్వంసకాండ సాగించినందువల్ల మనం మన జ్ఞాన భాండారం పోగొట్టుకున్నాం. చీనాలో అలా జరగలేదు. ఆనాటి జ్ఞానం ఈ నాటికీ సురక్షితంగా కాపాడుకుంటున్నారు వాళ్ళు. అది విశ్వశ్రేయస్సుకి వుపయోగపడుతోంది."


ప్రాణవల్లభ్‌కి ఇదంతా ఏం నచ్చదు. ఒక రోజుని నాతో అన్నాడు. "ఏమోయ్! మీ ఫ్రెండ్ హాల్దార్ పెళ్ళి చేసుకోడా ఏం? రోజులు గడుస్తున్నకొద్దీ వయస్సు పైబడుతోంది కాని తగ్గడంలేదుగా."

నా విషయంలో కూడా ఆమధ్య ఇలాటి ప్రసక్తే వచ్చింది. కాని నాకు ఉన్న బరువు బాధ్యతలు తెలుసు వాళ్ళకి. ప్రాణవల్లభ్ అన్నాడు: "ఏడీ. మనవాడు ఇంకా ఖాసి దాకా రాలేదుగా." ఖాసీ అంటే అతని పరిభాషలో క్వాజీ పర్మనెంట్-ఉద్యోగంలో సహం మాత్రం ఖాయం. అంటే కాయ దోరగా కూడా లేదన్నమాట.

ఇంక వరదాచరణ్‌ని పట్టుకున్నాను. నేను టైపు చేసే కాగితాలు అతనే సరిచూస్తాడు. అలాటప్పుడు వెళ్ళి అతని దగ్గర కూచుని అందుకునేవాణ్ణి. "భాయీ వరదా! మనసుకి నచ్చిన మనిషిని చూసుకునే సమయం ఇదేనయ్యా!" అన్నాను ఒకసారి. ఆ ట్టే ఉత్సాహం చూపించలేదతను. "ఏమిటోనోయ్! ఎంతెంత మంచి అవకాశాలు రావడంలేదు, రావడం. నీ ముందునించే జారిపోవడం" అన్నాను.

తరువాత గట్టిగా హెచ్చరించాను. "దేవుడు అస్తమానూ అవకాశాలు కల్పించడు సుమా! ఇందువల్ల ఓ రోజు

అనుమానించడంలో కూడా ఓ సుఖం వుంది. అది ఎంత వరకు? అదృష్టం తిరగబడనంతవరకూ—




నువ్వు గట్టిగా విచారించవలసి వస్తుంది."

కొంచెం మెత్తబడ్డట్టు కనబడ్డాడు. ఇంకొంచెం వివరంగా విషయం చర్చించడానికి సుముఖంగా వున్నట్టు కనపడ్డాడు. గుట్టుగా చెప్పాను అతనికి. "మన ఆఫీసులోనే పని చేస్తున్నవాళ్ళు, పెళ్ళిగాని అమ్మాయిలు ఎంతమంది వచ్చారో. ఎంతమంది పెళ్ళి చేసుకుని చక్కాపోయారో, లెక్కలేదనుకో."

"అవునవును" అన్నాడు వరద. "మిస్ శుక్లా సేన్ పాలిసీ సెక్షన్‌లో యల్ డీ క్లార్కు. చేరిన ఎనిమిది నెల్లకే ఉద్యోగం వొదిలివేసి వెళ్ళిపోయింది."

"తీరా ఆవిడకి పెళ్ళయింది, మన పక్క ఆఫీసులో పనిచేసే శ్యామలదాసుతోనే." అని కెక్కరించాను.

మరికొందరి పేర్లు చెప్పాడు వరద. "మాధురీమిత్ర, ఐ. బి. రాయ్. రీనాదాస్ గుప్త వీళ్ళు వచ్చారు వెళ్ళారు."

"మరి వచ్చి ఇంకా వెళ్ళిపోకండా ఉన్నవాళ్ళున్నారుగా" అన్నాను. అంటే తల పాపిట్లో కుంకం పెట్టుకునికూడా. అంటే పెళ్ళయిన తరవాత కూడా, ఉద్యోగం వొదిలిపెట్టకండా ఇంకా పని చేస్తున్నవాళ్ళూ ఉన్నారు. ఇద్దరు ముగ్గురు.

"హుఁ" అన్నాడు గంభీరంగా.

నే చెప్పాను "వరదా! నువ్వీ గవర్నమెంటాఫీసులో మాణిక్యంలాంటి వాడివి. డైరెక్టుగా అప్పర్ డివిజన్ క్లర్కుగా వచ్చేశావు. ముందు ముందు డిపార్టుమెంటల్ పరీక్షలక్కట్టి చివరికి ఏకంగా ఎకౌంటెంటువి కూడా అయిపోగలవు. అందుచేత పెళ్ళి బజారులో నీ డిమాండ్ బాగా ఎక్కువుంటుంది- నువ్వే చూడు. చెరువులోంచి అప్పుడే పట్టుకొచ్చిన రూయిచేపల్లా ఎగరేసుకుపోతారు. నువ్వు గేలం విసిరావంటే చాలు, ముల్లు అంగుట్లో దిగేసుకోడానికి చేపలు నేను నేనంటూ కొట్లాడుకుంటాయి. నే చెప్పేదేమిటంటే భయ్యా! చాందినీ తలా దగ్గిర లవర్స్‌లేన్‌కి వెళ్ళింక."

అదే మరొకళ్ళయితే, "నీకెందుకోయ్ ఇంత ఆత్రం" అని అడిగేసేవాళ్ళు. "ఆఫీసులో ప్రజాపతి పని నువ్వు పుచ్చుకున్నావెందుకని" అడిగేవాళ్ళు. (ప్రజాపతి వివాహసంధానకర్త అని విశ్వాసం.) కాని వరద నన్నలా అనలేదు. నాకు ఆఫీసు బయట పది మంది తెలుసునని అతనికీ తెలుసు.

వరద మెత్తపడుతున్నాడని గమనించి అతనితో అన్నాను: "నీ వంటివాడు చిన్నచూపు చూస్తూ వుండటంవల్లనే, పై ఆఫీసుల కుర్రాళ్ళు వచ్చి మన ఆఫీసులో అమ్మాయిల మెళ్ళల్లో దండలు వేసేసి చప్పట్లు కొట్టేస్తున్నారు. నిన్నుబట్టే మన ఆఫీసులో కుర్రాళ్ళని పనికి రానివాళ్ళ కింద కట్టి డిస్‌క్వాలిఫై చేసేస్తున్నారు."

ఏవో చిత్ర విచిత్రమైన పుస్తకాలు చదువుతూ వుండటంతో అతని బుర్ర మామూలు ధోరణిలో వుండటం లేదనిపించింది. వరదా అంటాడు: "అందరిలాగే నేనూ సుఖంకోసమే అన్వేషిస్తున్నాను. పూర్వకాలం మనిషినే అయితే నేనూ సత్యాన్వేషణే చేసేవాణ్ణి. కాని ఆ శక్తీ సాహసం నాకు లేవు. ఇంతకీ నువ్వేమిటంటావ్? ప్రేమలో సుఖం వుందనా?"

"వరదా! ఇహ నీతో వల్ల గాదయ్యా! ఏమిటి నువ్వనేది? దుఃఖం కోరి తెచ్చుకోడం కోసమేనా యేమిటి, వేలాదివేలు అబ్బాయిలూ, అమ్మాయిలూ దక్షిణేశ్వరం పంచవటిలోనూ, విలింగ్డన్ బ్రిడ్జిమీదా, కర్జన్ పార్కులో, లవర్స్‌లేన్‌లో, విక్టోరియా మెమోరియల్ దగ్గిర నది ఒడ్డునా ఆలీపూర్ చిడియాఖానా, నేషనల్ లైబ్రరీలోనూ, లేక్ దగ్గిరా జంటలు గట్టి తిరుగుతున్నది ఎందుకంటావ్?"


కాసేపు మౌనంగా ఉండిపోయాడు వరద అది చూసి సాహిత్యంలోంచి ఓ కొటేషన్ విసిరాను. "ప్రాచీన సాహిత్యంలో ఏం చెప్పారు? ప్రేమ అంటే చెరుకుముక్క లాంటిదని, సాహసించి కొరికి నములు, ఎంతో సుఖమిచ్చే రసం నోటినిండా ఊరుతుంది."

"ఇదేమిటి, చైనీస్ కొటేషనా! ఇండియన్‌దా?" అని అడిగాడు.

"ఎల్లాగవుతుందయ్యా చైనీస్‌ది? నీకు తెలుసా? మన ప్రాచీన భారతీయ సాహిత్యంలో ప్రేమ గురించి ఎ న్నిసాహస కృత్యాలు ఎంత ధైర్యంగా సూటిగా చెప్పారో. నీ మోడర్న్ సాహిత్యంలో కూడా లేదే?" అన్నాను.

Good News! JUST RELEASED
Read & Recommend
SAI MADE EASY SERIES
INTERMEDIATE ENGLISH MEDIUM
GUIDE CUM BOARD QUESTION
PAPERS ANSWERED 1982 EDITION
R. CHALAPATHI RAO'S
Senior PHYSICS Rs.14.00
Dr. T.S. RAMA RAO'S
Senior BOTANY Rs 12.00
N.B: NO V.P.P. SYSTEM
POSTAGE FREE FOR PREPAID ORDERS.
ATTRACTIVE TERMS FOR TRADE
namaste books
నమస్తే బుక్స్
VIJAYAWADA-520002 • Phone: PP 74645
1982 పాకె క్యాలెండర్ ఉచితం

సంక్రాంతి ముగ్గు



— సుహాసిని. రాజమండ్రి

అప్పుడు ఆఫీసులో పనిచేసే అవివాహిత యువతుల ముఖబింబాలు అతని మనోవీధిలో తచ్చాడ్డం మొదలెట్టినట్టున్నాయి. ఈ కుమారీమణుల్లో ఎవరిని చూస్తే మనవాడి హృదయ కమలం శతదళాలై విచ్చుకుంటుందా అని అంచనా వెయ్యడం మొదలెట్టాను. నాకు విచారం ఏమిటంటే. అసలు వరదాచరణ్‌ని దారిలోకి తీసుకురావడానికే ఆరు మాసాలు వృధాగా గడిచిపోయాయి. కిందటేడు ఈ రోజులోనే రెండు చక్కని తాజా పువ్వులు మా ఆఫీసులో పనిలో చేరాయి. చేరీ చేరగానే బుద్ధిమంతులైన యువకులు మొదటినుంచే కాసుక్కూచుని. సాహసంచేసి అవకాశం చేజిక్కించుకున్నారు. పెళ్ళి ఇంకా కాకపోయినా, కొందరికి మాత్రం ముక్కుకి తాళ్ళుపడ్డాయి. శుక్లా ముఖర్జీ గడుసుది. ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్ తాలూకు యస్. కె. సేన్ నిత్య నియమం తప్పకుండా ఆవిడ చెంగు పట్టుకుని తిరుగుతున్నాడు. మాధవీదాస్ గుప్తతో స్నేహం చేసినవాడు మా ఆఫీసులోవాడు కాదు. పైమేడమీద ఇంకో ఆఫీసులో పనిచేసే కుర్రాడు. ప్రాణవల్లభ్ అన్నాడు! "యూనియన్ ఆఫీసులో అయితే, అన్ని ఆఫీసుల్లో పనిచేసే గుమాస్తాలూ మన సోదరులే అంటారు. అయినప్పటికీ, మన లోకల్ దినుసు పరహస్తగతం అయిపోతోందే అని విచారం."

వరదాచరణ్ ముఖ కవళికలు గమనిస్తూనే ఉన్నాను– అతనిమనస్సు ఎవరివైపు మొగ్గుతోందీ అని. కొన్నిరోజులు మాటువేసి చూసేసరికి, అతని మొగ్గు మానసీ సమాద్దార్‌వైపు ఉందని కనిపెట్టాను– అయితే ఆ మొగ్గు చూపే హృదయం తాలూకు స్పీడోమీటర్ ముల్లు అప్పుడప్పుడూ అటూ,యిటూ సందిగ్ధంగా కదలంకూడా గమనించాను.

మానసి అనగానే నాకూ సంతోషం కలిగింది. హాల్దార్,సమాద్దార్- ఛందస్సు బాగా కుదిరింది. మిగతా పేర్లు కన్నా ఇక్కడ మాచింగ్ బాగా కుదిరింది. అతన్తో ఆ మాటే అన్నాను. అతనికి కోపం వచ్చేసింది. "ఓరి మూర్ఖుడా! పెళ్లైపోతే ఆడవాళ్ళ టైటిల్ ఎగిరిపోతుంది కదోయ్? ఊరికే పేర్లు కలిశాయని మురిసిపోతావేమిటి?"

"నేనేం మూర్ఖుణ్ణికాను." అంటూ ఎదురుక్కున్నాను. "నేను పెళ్ళినాటి సంగతి కాదు; పెళ్ళి తరవాత పది పదిహేనేళ్ళ, పాతికేళ్ళ తరవాత సంగతి ఆలోచిస్తున్నాను. ఇంగ్లీషు పేపర్లో, పెర్సనల్ కాలమ్‌లో చూడు – వివాహ వార్షికోత్సవాల ఎడ్వర్టయిజ్‌మెంట్లు మొదటి లైన్‌లోనే. పెద్ద అక్షరాల్లో ఆవిడగారి పుట్టింటిపేరు వుంటుంది. "హాల్దార్,సమాద్దార్ వరదా, మానసీ, పదిసంవత్సరాల క్రిందటి వివాహ దినాన్ని కృతజ్ఞతా పూర్వకంగా స్మరిస్తున్నారు" ఎల్లావుంది? అన్నాను.

వరద ముఖం వికారంగా మారిపోయింది. "భవిష్యత్తు గురించి యిలాటి వూహా కల్పన చేసేవాడివి.నువ్వు కథలూ. నవల్లూ ఏం రాస్తావోయ్! ఎక్కడి మానసీ సమాద్దార్, ఇంకా అసలు ఆవిడ మనస్సెలా వుందో ఏమీ తెలీదూ, ఇంతలోకీ వివాహం. రజతోత్సవం. పత్రికల్లో ఎనౌన్స్‌మెంట్ అంటావేమిటి?"

ఆహా! అర్థమయింది! మానసీ సమా



తారల ఫొటోలు

శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని.
సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. సయన్నార్,
ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు,
మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి!
వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా
ఫొటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....!
ఫొటోతో పాటు సినీతారల అడ్రసులున్న
పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.
విజయవాడ-2.

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు వత్స మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
**(A. J.) SONEPAT-131001.**

మీకు బేబి / బాబు కావాలా



స్త్రీ సంజీవి నెం 2
సంతాననిధి

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయంవీధి, తెనాలి-2. | 2 వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.

ద్దార్ గురించి అతని మనస్సు ఊగులాడుతోంది అని. ఇదివరలా కోపం వేరు. ఇప్పటి చికాకు వేరు.

మానసీ సమాద్దార్ సర్వీస్ బుక్ చూసి మరికొంత సమాచారం సేకరించాను. బ్రాహ్మణ కన్య. అతనిదీ, ఈమెదీ ఒకే శాఖ. అందుచేత వివాహానికి ఇరు పక్షాలా అభ్యంతరం వుండడానికి వీల్లేదు. వరదాచరణ్‌కి నా అభినందనలు తెలియపరిచాను. "ఆహా! ఎంత జాగ్రత్తగా నిదానంగా పని చేస్తావోయ్ నువ్వు! కులం గోత్రం జాతకం చూసుకుని మరీ ప్రేమ మార్గంలో పడుతున్నావ్!"

ఊహూఁ. వరద ముఖం ఇంకా ముటముటలాడుతోనే వుంది. ఇంకా అతని మనసులో సంశయం పీకుతూనే వుంది. నన్ను మళ్ళీ అడిగాడు : "నువ్వు ఏమిటంటావ్? ప్రేమలోనే సుఖం వుందనా?"

నాకు ఒళ్ళు మండుకొచ్చింది! "వరదా, ఈ కబుర్ల కింకా వ్యవధి లేదు. పనికి విజృంభించవలసిన సమయం ఇది. అయితే మంత్రం ద్వారా సాధించాలి, లేదా చతికిలబడి కూచోవలసిందే లావ్‌త్సే మొదలుకొని లిన్‌యూటాంగ్ దాకా అందరూ ప్రేమకీర్తనలు పాడినవాళ్ళే. ప్రేమలో సుఖమే లేకపోతే వాళ్ళంతా కట్లగట్టుకుని దూకుతారుటోయ్ ఇందులోకి?" చీనా రెఫరెన్స్ యిచ్చేసరికి వరద లేచి కూచున్నాడు.

అయితే ప్రేమకి ఎకౌంట్ ఓపెన్ చెయ్యడం ఎలాగ? అతడికి సలహా యిచ్చాను. "నువ్వే బౌలింగ్ ఆరంభించాలి. ప్రేమ అనే క్రికెట్‌లో టాస్ వెయ్యరు. అమ్మాయిలు బాటింగ్ ఆరంభిస్తారు. అబ్బాయిలు ఫీల్డింగ్‌లోకి దిగుతారు." పోనీ బౌలింగ్ ఆరంభిద్దామనుకో. కానిబాట్స్‌వుమన్ బాట్ చెయ్యకుండా ఆడనని భీష్మించుకుంటే యేం చెయ్యాలి?" అతని మొహంలో బెంగ కనపడింది. "అదేముంది! నాయిక అప్పటికప్పుడే నో బాల్ అనేస్తుంది. అసలు ఈ ప్రేమ క్రికెట్‌లో, బాటింగ్ చేసే వాళ్ళే అంపైర్‌గాకూడా ఉంటారనుకో."

"మరి! మరి...." అంటూ నీళ్ళు నవుల్తూ లేచి నిలబడ్డాడు.

"మరీ లేదు, గిరీలేదు. పద మెయిడెన్ ఓవర్ కొడుదువుగాని."

"అబ్బెబ్బే! అదంత సులభంకాదు. నూరు చెప్పు వెయ్యి చెప్పు, ఒకే ఆఫీసులో ఒకే గదిలో పనిచేస్తున్నాం. ఆఫీసు డిసిప్లిన్ అంటూ ఒకటుందిగా మరి?"

"కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌లోగాని, సర్వీస్ కాండక్ట్ రూల్స్‌లోగాని యెక్కడా రాసిలేదు, సహోద్యోగినిని ప్రేమించరాదూ అని. మహా అయితే ఆఫీసు టైంలో ప్రేమించకండోయ్, అంటారేమో! అంతే!" గట్టిగా బల్ల గుద్ది చెప్పాను.

వరదాచరణ్ కొంచెం దారికొచ్చాడు. ఇహ మీదట ప్రేమ విషయంలో ఆఆలూ కఖాలూ నేర్చుకోడానికి కృషి ఆరంభించాడు. బ్రిటిష్ కౌన్సిల్‌నించి పుస్తకాలు తెచ్చుకున్నాడు. "మరింక నవ్వించకోయ్ వరదా" అన్నాను. "ఈ మోస్తరుగా కళ్ళు పొడుచుకుని పుస్తకాలు చదివితే ప్రేమ కుదిరి రాదయ్యా. ప్రేమ వుందే, అది అచ్చం జలుబూ, దగ్గూ లాంటిది. జలుబుచేస్తే హాచ్చిహాచ్చి అని తుమ్ముచ్చేస్తుంది. ఆగదు. అది అణుచుకోడం కుదరదోయ్."

పాపం వరద మనసు కష్టపెట్టుకున్నాడు. "అబ్బో! స్నేహితుడు, సలహాదారు ఉపదేశాలుచేసే మహాత్ముడివి నువ్వు! మరి నువ్వేగా నా వెంట తగులుకున్నావు?"

నిజమే-తప్పు నాదే అనిఒప్పుకున్నాను.

వరదా అన్నాడు: "విదేశాల్లో- అమెరికాలో ప్రేమ గురించి కావలిస్తే హాండ్ బుక్స్ గైడ్స్ దొరుకుతాయి. ఏయే పర్వంలో ఏం చెప్పాలో, ఏం చెయ్యాలో, ఎలాటి దుస్తులు తొడుక్కోవాలో, ఏం తినాలో, ఎలా ఫోన్‌లో మాట్లాడాలో అంతా వివరంగా రాసి వుంటుంది. ఆట్టే అనుభవం లేనివాళ్ళు ఆ పుస్తకాలు కొనుక్కుని ప్రేమ సముద్రం దాటుతారు"

బెంగాలీలో కూడా అటువంటి పుస్తకాలు అవసరమేసుమా అని నేనూ ఒప్పుకున్నాను.

"పుస్తకాల్లో చదివాను" అని చెప్పాడు వరద. "విదేశాల్లో చక్కని, ముచ్చటైన భాషలో మాట్లాడే తీరు వుంది. పువ్వుల భాషలో మాట్లాడుకోవచ్చు. రకరకాల పువ్వులకి రకరకాల గూఢార్థాలు. అవి ఆ అబ్బాయిలూ అమ్మాయిలకే అర్థమౌతాయి. ఫలాని మాసంలో ఫలాని పువ్వుల గుత్తి పంపించాడూ అంటే, నేను నిన్ను ప్రేమిస్తున్నానూ అని అర్థం."

"నిజం?" అన్నాను ఆశ్చర్యపోయి.

"ప్రథమ పుష్పపత్రానికి జవాబు రాకపోతే, రిమైండర్ పంపించే ఏర్పాటుంది. కొన్ని రకాల పువ్వులు పంపితే అర్థం ఏమిటంటే నేను నీ కోసం ఇంకా నిరీక్షిస్తూనే ఉన్నానుసుమా అని."

"ఇదేం లాభంలేదు. మన దేశంలో ఈ పువ్వులు పంపడం అదీ బాగుండదని స్పష్టం చేశానతనికి. పువ్వుల్తో కొడితేనాటి

ఘాటుకి మానసీ సమాద్దార్ మూర్ఛపోవచ్చు. మనదేశంలో పువ్వులు పెళ్ళిళ్ళలోనూ, మొదటి రాత్రికీ, పూజల్లోనూ, మృత్యు సమయంలోనూ తప్ప మరెక్కడా వాడరు. పువ్వుల్నిబట్టి ఆంతర్యం తెలుసుకునే విద్య మన అమ్మాయిలకి లేదోయ్ వరదా!"

మానసీ సమాద్దార్ ముఖం అందంగా కళకళలాడుతూ ఉంటుంది. కంఠంలో తియ్యదనం ఉంది. మంచి ఆకర్షణగల అమ్మాయి అని నచ్చచెప్పానతనికి. "వరదా! సదవకాశం అనేది డాలీకాచ్ లాంటిది. అది నీ చేతిలోకి వచ్చిపడదు. కాచ్‌కోసం నువ్వే పరుగెత్తుకెళ్ళి అందుకోవాలి. ప్రతిరోజూ నీకూ, ఆమెకీమధ్య ఫైల్స్ నడుస్తూ ఉంటాయిగా. అదీగాక సాయంత్రం ఆఫీసు నించి వెళ్ళిపోయేటప్పుడు కొంచెం నీ స్పీడో మీటర్ కంట్రోల్ చేసుకుని ఆమె స్పీడ్‌తో ఎడ్జెస్ట్ చేసుకోవచ్చు."

నాలిక్కొరుచుకున్నాడు వరద. "అవ్వ! ఆఫీసు ఫైల్‌లో రహస్యంగా ప్రేమ లేఖ పెట్టి పంపనా! అసంభవం. దారికాచి అమ్మాయిని చికాకు పెట్టడమా! ఇంపాసిబుల్."

"చికాకా? సంతోషపెట్టడం ఎందుకనుకోకూడదూ? నువ్వీమధ్య ఆమె వైఖరి గమనించడంలేదా? నువ్వు ఫైల్లో మునిగిపోయుంటే, తెల్లబోయిన లేడిపిల్లలాగా నీకేసి చంచల దృష్టితో ఆర్టే చూస్తోంది." కొంచెం సాహసం పుట్టించాలని చెప్పాను.

ఆ పైన ధైర్యం చేసి ఇంగ్లీషులో ఒక ప్రేమ పత్రం పరపరా రాసి పారేశాడు. ఉత్తరం చిత్తు ప్రతి చూసి చెప్పాను. "ఇదంతా ఇంగ్లీషులో నెరవేరే వ్యవహారం కాదోయ్ నాయనా! డియరెస్ట్, డార్లింగ్ వగైరా ఉత్తరం ఆదిలోనే చూసేసరికి, సంప్రదాయ కుటుంబపు బెంగాలీ అమ్మాయి బెదిరిపోతుంది. ఎవ్వరూ చూడకుండా చింపి పోగులు పెడుతుంది. ప్రేమపత్రాల ఫస్ట్ రౌండ్‌లో మర్యాదగా మాననీయాసు, సుచరితాసు, సవినయ నివేదన వగైరా వగైరామాటలు అంటే, చిక్కితే చేప, జారిపోతే నీళ్ళూ అన్నట్టుండాలి."

ఆ తరవాత కొద్ది రోజులకే బెంగాలీలో ఒక ఉత్తరం రాయడానికి అదను చిక్కింది ఏదో మామూలు కొంచెం నలత మూలంగా మానసీ సమాద్దార్ రెండు రోజులు కాజువల్ లీవ్ పెట్టింది. మూడో రోజు ఆమె ఆఫీసుకి వొచ్చినప్పటి కింకా








ప్రేమకు మరణం లేదు. చివరికి ప్రేమ ప్రేమలోనే కలిసిపోతుంది.

—టి. బి. ఆల్డ్రిక్

*　　*　　*

నమ్మకమైన స్నేహితుడు దైవానికి ప్రతి రూపం లాంటివాడు.

—నెపోలియన్

*　　*　　*

ఒక రోజంతా పొందిన ఆనందం ఒక గంటలో అనుభవించిన బాధ ముందు దిగదుడుపే.

—థామస్ పులేర్

*　　*　　*

అందరికంటె ఎక్కువ బలం గలవాడెవరో తెలుసా? అందరికంటె తక్కువ కోపం గలవాడే!

—ఒక సూక్తి

*　　*　　*

సంస్కర్తలందరూ బ్రహ్మచారులే.

—జార్జి మూర్

*　　*　　*

గొర్రె కోసం కోర్టుకు వెడితే బర్రె కూడా పోతుంది.

—జర్మన్ సామెత

సేకరణ :

—ఎస్. ఈసుబ్, గుడికల్లు

---

నోటికి గుడ్డ అడ్డం పెట్టుకుని దగ్గుతోంది అప్పుడప్పుడు. ఆ రోజు టిఫిన్ టైంలో నేనే బెంగాలీలో డ్రాఫ్టు తయారుచేశాను వరద ఎప్రూవ్ చేశాడు.

ఉత్తరం ఇలా రాశాను: "సుచరితాసు, రెండు దినాలు మీరు ఆఫీసుకి రాకపోవడంతో మీ ఆరోగ్యం గురించి చాలా ఆందోళన చెందినాను. ఏదో అంతా వెలితిగా కనబడినది. మీ ఖాళీ కుర్చీవైపే చూస్తూ ఉండిపోయినాను. మన ఈ ఉద్యోగ ప్రపంచంలో సుందరీమణులైన యువతులకు కొదువలేదు. కాని మీవంటి సరళ సుందర ముఖ భంగి, నిష్కల్మషమైన ప్రసన్నవదనం, సురుచిర పూర్ణ వస్త్రాలంకరణ వైభవం, అతిలేని మితిలో ముఖాలంకార విధానమూ చూచి, మీరు అందరివంటివారూ కాదని, వందమందిలో ఒకరుగా ఎన్నదగినవారని, నాకు తోచినది. ఒక్క జతగాజులుతప్ప మరేమీధరించరు. ఆనాడు ఏనాడో మొహిత్‌లాల్ మజుందార్ వ్రాసినారుగదా, "బంగారు చేతికి బంగారు కంకణం, ఏది దేని కలంకారం?" అని

ఉత్తరం యథాసమయంలో మానసీ ఫైల్లో పెట్టి మీకు ఉత్తరం పంపవచ్చు. మీ అనుమతి లేకండా మిమ్మల్ని ట్రామ్ స్టాప్ దగ్గర పలకరించనూవచ్చు. కాని నాకు జీవితములో చాటుమాటు పనులు దొంగతనం చేసినట్లు భయపడుతూ చెయ్యడం ఇష్టములేదు. అందువలన సరాసరి మీకే ఉత్తరం వ్రాస్తున్నాను. దీనివల్ల మీకు చికాకు కలిగినచో, ఈ ఉతరం చింపివేసి నన్ను క్షమించండి. అది నాకు తెలిసేటందుకుగాను రేపు మీరు నల్లని పోల్కాడాట్ చీర కట్టుకుని రండి. దాన్ని బట్టి అర్థం చేసుకుంటాను. అలాకాక, ఎలుండి మీరు మెజెంటా ఎరుపు టెరికాట్ చీర ధరించి వచ్చారంటే, నేనెంతో అదృష్టవంతునిగా భావించుకోగలను. మీ శరీరారోగ్యం జాగ్రతగా కాపాడుకోమని ప్రార్థన —ఇతి."

చీర సంగతి రాస్తే వరద భయపడ్డాడు. కాని నేనే గట్టిగా దబాయించి, అది ముఖ్యావసరం అని బలవంతాన ఉత్తరంలో చొప్పించాను. అసలు ఆమె ఎలాటి చీరలు కట్టుకుంటుందో అతనెన్నడూ గమనించనేలేదు. "ఆమెకి నల్ల పోల్కాడాట్ చీర అసలు ఉందో, లేదో!" అన్నాడు.

"ఉందోయ్ బాబూ వుంది. నేను గమనించానుగా" అన్నాను. ఆపైన అతన్ని ఏడిపించాలని అన్నాను. "లేకపోతే ఇవాళే న్యూ మార్కెట్‌కి వెళ్ళి ఒకటి కొనుక్కుంటుంది. యిష్టంలేని వాళ్ళమీగ కసి తీర్చుకోడానికి ఆడవాళ్ళు ఎంత చురుగ్గా చురక వెయ్యగలరో నీకు తెలీకల్లే వుంది."

సమాద్దార్ చేతికి అందింది. అందుకుని గబగబా తెరిచి ఒక్కసారి టూకీగా చూసేసింది. చూసి మడిచిపెట్టి వానిటీ బాగ్‌లో కుక్కేసింది. ఆమె ముఖంకేసి చూస్తే, ఏ భావమూ తెలియలేదు.

"ఏం చిక్కుల్లో పడేశావోయ్ నన్ను?" అన్నాడు వరదా చరణ్. "రేపు ఆఫీసుకి రావడం మానేద్దామనుకుంటున్నాను"


పైకి ఏం చెప్పినా, నాకూ లోలోపల జడుపుగానే వుంది. ఈ రభస అంతా ఏమీ లేకండా, అతనికి ఏదో సంబంధం చూసి చేసేస్తే సరిపోయేది. కాని యేంలాభం బాణం కాస్తా వొదిలేశాం. అది తిరిగి వెనక్కి లాక్కునే ఉపాయం లేదు.

[ఇంకా వుంది]

బెంగాలీనుంచి అనువాదం :

సూరంపూడి సీతారామ్

---



## రక్తదాన కర్ణ
## శ్రీ పెళ్ళకూరి గోపీకృష్ణ

ఆధునిక వైద్యంలో రక్తం ఎక్కించడం అతి ప్రధానమైన చికిత్సా విధానం. ఇది ఉత్తమోత్తమమైనదేకాక విలువ కట్టలేనిది. అనేక సందర్భాలలో తక్షణం రక్తం ఎక్కించినందువల్లనే ప్రాణాలను కాపాడడానికి వీలవుతుంది. రక్తదానం గురించి ప్రజల్లో వున్న భయం అనవసరమైంది. రక్తమిచ్చిన 48 గంటలలో మళ్ళీ ఆ రక్తం ఆ వ్యక్తి శరీరంలో భర్తీ అవుతుంది. మూడు నెలలకొకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవసేవ చేయవచ్చు. ఇటువంటి కార్యక్రమంతోనూ, చిన్న చిన్న పుస్తకాల ప్రచారంతోనూ ప్రజల్లో రక్తదాన ఉద్యమం ప్రాధాన్యతను ప్రబోధిస్తున్న శ్రీ పెళ్ళకూరి గోపీకృష్ణ యిప్పటికి 49 సార్లు రక్తదానంచేసి "రక్త దాన కర్ణ" గా ప్రశంసలందుకున్నారు. వీరు నెల్లూరు వాస్తవ్యులు. అనేక సేవాసంస్థల, ప్రముఖుల ప్రశంసలందుకుంటూ స్వచ్ఛంగ రక్తదాన ఉద్యమంద్వారా నిస్వార్థమైన మానవ సేవ చేస్తున్నారు.